విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 319 | బుధవారం 25-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## నాడు సాగు పండుగ.. నేడు దండగైంది: కేటీఆర్

**హైదరాబాద్, జూన్ 24:** దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దండగైన వ్యవసాయం పదేళ్ల కేసీఆర్ పాలనలో పండగైందని, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో మళ్లీ దండగైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మంగళవారం తన ఎక్స్ ఖాతాలో కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలను పోస్టు చేస్తూ ప్రశ్నలు సంధించారు. "రూ.10 వేల రైతుబంధు స్థానంలో రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని ఓట్లు దండుకుని రూ.12 వేలకు కుదించడం సంబరమా? రైతు భరోసా రెండుసార్లు ఎగ్గొట్టి ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం ఆగమేఘాల మీద డబ్బులు వేయడం సంబరమా? వ్యవసాయం అంటే రైతు భరోసా ఒక్కటేనా?" అని ప్రశ్నించారు. కరోనా విపత్తులోనూ రైతుబంధును ఆపకుండా ఇచ్చి, ఊరూరా పంటల కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులకు అండగా నిలబడి దేశానికి ఆదర్శంగా నిలిచిన చరిత్ర బీఆర్ఎసదని పేర్కొన్నారు. రూ.5 లక్షల రైతు బీమాతో ధీమానిచ్చామన్నారు. 'రైతు భరోసా ఎగ్గొట్టి.. రైతు బీమాను పక్కనపెట్టి.. రుణమాఫీని తుంగలో తొక్కి.. క్వింటాలుకు రూ.500 బోనసకు సున్నంపెట్టి.. కల్లాల్లోని ధాన్యం కొనకుండా కన్నీళ్లు పెట్టించి.. రైతులను పండగ చేసుకోమంటారా? కాంగ్రెస్ మోసాలకు గుణపాఠం తప్పద'న్నారు.

### ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకే
## ఫోన్ ట్యాపింగ్..
**బీఆర్ఎస్‌పై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్**



5

**హైదరాబాద్ జూన్ 24**
ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్ రెడ్డి వాంగ్మూలాలను ఇవాళ(మంగళవారం) సిట్ అధికారులు నమోదు చేశారు. 2023 నవంబర్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4వేల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు కనుక్కున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్ హాజరయ్యారు.

# పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు..
## నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్




**హైదరాబాద్ జూన్ 24**
ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు.

ఇవాళ(మంగళవారం) గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**పదేళ్లు అధికారం మనదే..**
గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు.


మిగతా 5లో...

### బ్లాక్ బాక్స్ ఊహాగానాలపై
## కేంద్ర మంత్రి క్లారిటీ



న్యూఢిల్లీ: అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్‌కు బయలు దేరిన ఎయిరిండియా విమానం గాల్లోకి ఎగిరిన కొద్ది క్షణాల్లోనే కుప్పకూలడం పెను విషాదాన్ని నింపింది. విమానంలోని 241 మందితో సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మరుసటి రోజే ఘటనా స్థలిలో డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు కనుగొన్నారు. అయితే బ్లాక్ బాక్స్ విశ్లేషణ కోసం అమెరికా పంపినట్టు తాజాగా ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియా లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోంది' అని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.

## ఏం సాధించారని రైతు సంబురాలు?: హరీశ్



**హైదరాబాద్, జూన్ 25:** రైతు సంబురాలు ఎందుకు చేస్తున్నారని, ఏం సాధించారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేశారని మండిపడ్డారు. రైతు సంబురాలు అంటూ సచివాలయం ముందు సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి తన సంకుచిత మనస్తత్వాన్ని బయటపెటుకున్నారని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సంస్కారం లేని విధంగా మాట్లాడి తన చిల్లర బుద్ధిని విమర్శించారు. తెలంగాణకు శనిలా శాపంలా మారిన రేవంత్‌రెడ్డి ఉల్టా చోర్ కొత్వాల్‌కు డాంటే అనే రీతిలో పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించిన ప్రగతిని తక్కువ చేసి చూపి రాష్ట్ర ప్రజలను అవమానించారని ధ్వజమెత్తారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై భరోసా లేక విధిలేని పరిస్థితుల్లో రైతు భరోసా నిధులు ఇచ్చి.. తానే రైతులకు ఛాంపియన్ అని రేవంత్ రెడ్డి దర్పాన్ని ప్రదర్శిస్తే నమ్మేవారెవరు లేరని ఆయన అన్నారు.

## కేసీఆర్.. దమ్ముంటే అసెంబ్లీకి రా



5

- తెలంగాణ ద్రోహులెవరో అక్కడే తేల్చుకుందాం
- గోదావరి, కృష్ణా జలాలు, బనకచర్లపై చర్చ పెడదాం
- 3 వేల టీఎంసీలు వృథా పోతున్నాయని చెప్పిందెవరు?
- రోజాకు రతనాల సీమ హామీ ఇచ్చిన చవట ఎవరు?
- కృష్ణాలో 555 టీఎంసీల వాటా అడగకుండా
- 299 టీఎంసీలకు సంతకం పెట్టింది మీరు కాదా?
- రైతు భరోసా విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

# పశ్చిమాసియా ప్రశాంతం
## ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ

**12 రోజుల యుద్ధానికి ముగింపు**
**ముందుగానే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు**
**ట్రంప్ ప్రకటన తర్వాత కూడా భీకర దాడులు**
**ఇరు దేశాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్**
**విరమణకు అంగీకరించాం: ఇరాన్ మీడియా**
**ఇరాన్ అణు రియాక్టర్లు దెబ్బతినలే: ఐఏఈఏ**
**ఐఏఈఏ నుంచి వైదొలుగుతాం: ఇరాన్**

టెహ్రాన్/టెల్‌అవీవ్/వాషింగ్టన్, జూన్ 24: పశ్చిమాసియాను యుద్ధ మేఘాలు వీడాయి. 12 రోజులుగా ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య జరిగిన భీకర యుద్ధానికి ముగింపు లభించింది. ఆదివారం బీ2 బాంబర్లతో అమెరికా రంగంలోకి దిగిన తర్వాత పరిస్థితులు వేగంగా మారిపోగా.. సోమవారం ఖతార్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులతో.. కాల్పుల విరమణ వైపు అడుగులు పడ్డాయి. సోమవారం రాత్రే ట్రంప్ తన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో.. "ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఇరు దేశాలు దయచేసి ఒప్పందాన్ని ఉల్లంఘించొద్దు" అని పోస్టు చేశారు. "ఏకకాలంలో ఇరాన్, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ కోసం నన్ను సంప్రదించాయి. దాంతో ఒప్పందానికి మార్గం సుగమమైంది. అర్ధరాత్రి 12 దాటాక(అమెరికా కాలమానం) తొలుత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెడుతుంది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణకు సిద్ధమవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ పేర్కొన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. అయితే.. కాల్పుల విరమణ కోసం ట్రంప్ ప్రాధేయపడ్డారని వెల్లడించింది. ఖతార్‌లోని అమెరికా బేస్‌లపై దాడుల తర్వాత కాల్పుల విరమణ కోసం ట్రంప్ ఇరాన్‌ను ప్రాధేయపడినట్లు బీబీసీ–పర్షియా కూడా ఓ వార్తను ప్రచురించింది.

**ఇజ్రాయెల్ అంగీకారం..**
ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణపై ప్రకటన చేసింది. ట్రంప్‌నకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు. అయితే.. ఇరాన్ నుంచి అణుముప్పు ఇంకా తొలగిపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' అన్ని లక్ష్యాలను ఇజ్రాయెల్ సాధించిందని చెప్పారు. ప్రత్యర్థి(ఇరాన్) నుంచి ఉన్న రెండు ప్రధాన ముప్పులను(అణు కార్యక్రమం, బాలిస్టిక్ క్షిపణులు) తొలగించామన్నారు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకూ ఇరాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులను ప్రయోగించింది. దీని కారణంగా టెల్‌అవీవ్ శివార్లలోని బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతినగా.. నలుగురు మృతిచెందారు. ఆ తర్వాత ఇరాన్ కాల్పుల విరమణ ప్రకటన చేసింది.

తమపై దాడుల తర్వాత ఇరాన్ ప్రకటన రావడం.. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోకపోవడంతో.. ఇజ్రాయెల్ కూడా టెహ్రాన్‌పై ప్రతిదాడులు జరిపింది. ఇలా ఇరు దేశాలు పరస్పరం దాడులు జరుపుకొన్నట్లు నివేదికలు రావడంతో ట్రంప్ సీరియస్ అయ్యారు. ఇరు దేశాల చర్యలను తప్పుబట్టారు. "నేను వారితో(ఇరాన్) సంతృప్తిగా లేను. ఇజ్రాయెల్‌తో కూడా సంతృప్తిగా లేను" అని వ్యాఖ్యానించారు. హేగ్ నగరంలో జరగనున్న నాటో సదస్సుకు వెళ్లే ముందు ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని, ఇజ్రాయెల్ తమ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించాలంటూ హెచ్చరికలు జారీచేశారు. ఇరాన్‌పై దాడి చేస్తే.. తీవ్ర



ఉల్లంఘన కింద పరిగణిస్తామన్నారు.

# రైతులకు అండగా రేవంతన్న ప్రభుత్వం

**ఉప సభాపతి తోటే నియోజవర్గం అభివృద్ధి - ఎమ్మెల్యే పై తప్పుడు మాటలు మాట్లాడటం మానుకోవాలి,**

**కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు,దొంగల జనార్దన్ రెడ్డి,**



**తొవ్వ, ప్రతినిధి,కురవి, జూన్ 24,**
తెలంగాణ రాష్ట్రంలో రేవంతన్న ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ రైతు రుణమాఫీ తో పాటు రైతు భరోసా ఇస్తూ ఉన్నదని గ్రామ పార్టీ అధ్యక్షుడు దొంగల జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో గ్రామ పార్టీ కార్యదర్శి జక్కుల నాగన్న తో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గుంట భూమి ఉన్న రైతు నుండి 15 ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా రైతులకు పెట్టుబడి సాయం ఇస్తుందని ఆయన అన్నారు. డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ కు పరిపాలన అంటే ఏమి తెలవదు అధికారులు ఎక్కడుంటారో తెలవదు, నిధులు ఎలా తేవాలో తెలవదని ప్రతిపక్ష నాయకులు అనటం దోల్లతనంగా కనిపిస్తుందని ఆయన అన్నారు. 40 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ఒకసారి మంత్రిగా చేసిన మీరు అభివృద్ధి చేయలేదుగాని ఒక సంవత్సరంలోనే అభివృద్ధి ఎలా అవుతుందని అనుకోని మాటలు అంటున్నారు అని ఆయన ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే ఎప్పుడు పదవుల కోసం పాకులాడలేదని అన్నారు. కష్టపడే వాళ్లకు పదవులు వాటి అంతటి అవే వస్తాయని అన్నారు. చదువు జ్ఞానం ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అయితే ఓర్వలేక చటాకుల మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ఉంచి అందిన కాడికి జేబులు నింపుకొని వెళ్లారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ పేద ప్రజలు ఇల్లు నిర్మించుకునే దాకా వారీ వెంటే ఉండి ఇల్లు కట్టించి గృహప్రవేశం చేపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టపరెడ్డి రామిరెడ్డి. బజ్జూరి చైతన్య రెడ్డి. శ్రీపాద పూర్ణాచారి. బుడేగ రమేష్. నాగిరెడ్డి. బుడేగ రవీందర్. లచ్చినారి. జిన్నే రమణ. బుర్ర అయిలయ్య. మద్దినాల కొమురెల్లి. కత్తి వీరన్న. బుడేగ పిచ్చయ్య. తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**



**బయ్యారం,తోవ్వ,జూన్ 24**
ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హెూమాన్ని అపాలని మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని ఉత్తర భారతంలో ఏజెన్సీలో పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల కనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.జూన్ 25న వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్వహించే రాష్ట్ర సదస్సుకు పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు 5 షెడ్యూల్ 6 షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవులపై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్య వాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణలు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తున్నారన్నారు.కనీస పౌర ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరి కలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకో వాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కగార్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేశారు.

# రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు

**-రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖీ**



**బయ్యారం,తోవ్వ,జూన్ 24.**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతటా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు వేదికలలోని రైతులతో రైతు భరోసా పథకంపై ముఖా–ముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం, కొత్తపేట రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు .రైతు వేదికల్లో రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో రైతులు హాజరై ముఖ్య మంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. బయ్యారం రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాంజీ,ఎమ్ పిడీఓ విజయలక్ష్మి, గంధంపల్లి కొత్తపేట రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు ,ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,కారుబోతుల రామ్మూర్తి,గట్టు శ్రీనివాస్, బోడా సాయి క్రిష్ణ, సపవత్ రాందాస్, ఇస్మాయిల్,రైతులు కందేపూనేని సుధాకర్,చల్లా క్రిష్ణ,చాట్ల పాపారావు,బురా శంకర్,భూక్యా బాలకిషన్,బూర శ్రీను,పెన్గొండ పుల్లయ్య ,పుల్లూరి బాలరాజు ,ధారా రఘుపతి, గుర్రం అన్నపూర్ణ,భర్మవత్ పద్మ రైతాంగం పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి

**మెడికల్ క్యాంప్ అవగాహన సదస్సు**



**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 24:** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశానుసార%శీ% ధర్మరావుపేటలో నేడు వైద్య శిబిరము డాక్టర్ సునీత ఎంఎల్ హెచ్ పి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్నీ డిప్యూటీ డెమో అనిల్ కుమార్ పరిశీలించి అవగాహన కల్పించినారు. సీజన్ అనుకూలంగా సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రక్త విరేచనాలు, జ్వరం మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలుషి తము గాని ఆహారము, నీరు తీసుకో వాలని తెలిపినారు. దోమలు పుట్టకుండా, పెరగ కుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికా కుండా ఉండాలని కోరినారు. గ్రామంలో డెంగీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఇంటికి వెళ్లి డాక్టర్ గారి సహాయముతో తగిన చికిత్సలు అందించి, గ్రామములో గ్రామ పంచాయితీ సెక్రెటరీ, సిబ్బంది సహాయముతో ఇండోర్ స్ప్రే, అవుట్ డోర్ స్ప్రే పరిశీలించడం జరిగినది. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య సిబ్బందికి తెలిపి ,వారి సహాయం ద్వారా తగిన పరీక్షలు, చికిత్సలు తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితము గడపాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ వివిధ శాఖల సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ అవసరమున్న వారికి తగిన సేవలందిస్తున్న మాని తెలిపినారు.

**ఈ కార్యక్రమములో డాక్టర్ సునీత,** డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,సిహెచ్ఓ రాజయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, గ్రామపంచాయతీ సెక్రెటరీ అనిత, ఆరోగ్య పర్యవేక్షకులు దామోదర్ రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్, కనక లక్ష్మీ, సుజాత,ఆశ కార్యకర్తలు సుజాత, చిట్టి, పద్మ, పవిత్ర ,గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

**కూకట్‌పల్లిలో హెరిటేజ్ పాకెట్ పాలు పగిలిపోయాయని**

# పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన బాధితులు

**తొవ్వ : 24 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**
అరదుగా వచ్చే కేసులలో ఇదొకటిగా నిలిచింది అని పోలీస్ లు చెబుతున్నారు.పాలు పగిలాయని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు.కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నదీప్ సూపర్ మార్కెట్లో హెరిటేజ్ పాలను కొనుగోలు చేసి ఇంటికి తెచ్చి కాచిన తరువాత మొదటి ప్యాకెట్ బాగానే ఉంది.మరో ప్యాకెట్ ఉదయం కాచేసరికి పగిలిపోయాయి. అసలు ఏంటి అని ప్రశ్నించగా





వాళ్లకి మేము ఏమి చేస్తాం అంటూ సమాధానం ఇచ్చిన దుకాణదారుడు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు.. స్పందించిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## మాకు ఎప్పుడు రైతు భరోసా సంబరాలు

**మా భూములకు పట్టాలుఇవ్వండి మహాప్రభో**

**నాడు రైతుబంధుకు.. నేడు రైతు భరోసా కు దూరం**

**కేసముద్రం రైతు వేదిక ఎదుట నారాయణపురం గ్రామ రైతుల నిరసన..**



**తొవ్వ, కేసముద్రం, జూన్ 24:**
మాకు ఎప్పుడు ఈ రైతు భరోసా సంబరాలు అంటూ.. నారాయణపురం గ్రామ రైతులు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ధారావత్ రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది రోజులుగా రైతన్నల ఖాతాలో కోట్లు రైతు భరోసాజమ చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్నారని, తాము గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా 1,827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాణాలలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసిందని, ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఎంజాయ్మెంట్ సర్వే చేసి 600 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు ,తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని కానీ , గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాప్రభుత్వం పట్టించు కోవాలని మా గ్రామంలో రైతులకు పాసుపుస్తకాలు లేకపోవడంతో దాదాపు 700 మంది రైతులకు పంట రుణాలు రుణమాఫీ రైతుబంధు రైతు భీమా ఇతర ప్రభుత్వ పథకాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు చేసుకుంటుంటే మా గ్రామం మాత్రం అనాధగా మారిన వైనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు పడ్డదారు పాసుపుస్తకాలు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన భూభారతి చట్టం కింద తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని తమ భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దారావత్ రవికుమార్, భాస్కర్, లక్ పతి,రమేష్, భాషా, శ్రీను,జాన్, నవీన్, శేఖర్,వెంకన్న,బాలచందర్,రమేష్ ,భీమా, మంగమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు**



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 24**
కార్మిక హక్కుల పరిరక్షణ కోసం, కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగి సోమలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏఎల్ఓ,తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో సమ్మె నోటీసులు అందజేసి అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని అన్నారు.కార్పొరేట్ సంస్థలకు ఎర్ర తివాచీ పరిచి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. బిజెపి అవలంబించే కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం,మండల నాయకులు వంగాల మారయ్య, నకిరకంటి రాము, బూడిద బిక్షం, వరికుప్పల వెంకటేశం, తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిచేడు ఉన్నత పాఠశాలలో పర్యావరణ యోగ

**యాదాద్రి జిల్లా: మోత్కూరు: తొవ్వ ప్రతినిధి: జూన్ 24**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల పరిధిలోని పొడిచేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పర్యావరణ యోగ సూర్య నమస్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య హాజరై పకృతిలో సూర్య నమస్కారాలు ఎలా చేయాలో వివరించారు. సూర్యునికి నమస్కారం చేయడం మన ఆరోగ్యానికి మేలు చేసిందని తెలిపారు. ప్రాణాయామం గురించి వివరిస్తూ ప్రకృతి ఆరోగ్యంగా ఉంటే మన శ్వాస కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. యోగా చేసిన తర్వాత ఒక పర్యావరణ కి పనికి వచ్చే పని చేయాలని అన్నారు. మొక్కకు నీళ్లు పోయాలి, తరగతి క్లీన్ చేయాలి, చెత్త కాగితాలు ఎత్తుతాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉప సభాపతి

**బిరైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం, - బిబిసంవత్సరం పాలనలో వేల ఉద్యోగాలు,**

**బిబిబడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు,**

**డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్,**







**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి 23,** తెలంగాణ రాష్ట్రంలో రేవంతన్న ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని డోర్నకల్ శాసనసభ్యులు శాసనసభ ఉపసభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడుతున్న వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సంవత్సరం పాలనలో దాదాపుగా యువతకు 65 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఇప్పుడు ఒక కుంట ఉన్న రైతుకు 15 ఎకరాలు ఉన్న రైతుకు రైతు భరోసా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో రైతుల పండుగ నడుస్తుందని అన్నారు. రైతు భరోసా పథకం దేశానికే ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయ. సిరోలు తాసిల్దార్ పున్న%శీ% చందర్. ఎంపీడీవో కే వీరబాబు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం. మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి. ఆలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి. మాజీ ఆలయ చైర్మన్ బండి లక్ష్మారెడ్డి. వ్యవసాయ అధికారి నరసింహారావు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నెల్లూరు రవికుమార్. లక్ష్మీ రెడ్డి. ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్. మండల ప్రధాన కార్యదర్శి అవిర మోహన్ రావు. ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్. సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్. టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్. దళిత రత్న దైన భద్రయ్య. బెడద వీరన్న. ఎర్ర నాగేశ్వరరావు. వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపును పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 23:** జిల్లా కేంద్రంలోని సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండేందుకు అదే విధంగా విష జ్వరాలు ప్రభలకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల ను మంగళవారం సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ పరిశీలించారు , హస్తినాపురం కాలనీ సబ్ సెంటర్ అంబేద్కర్ నగర్ కాలనీ యూపీఎస్సీ సెంటర్ల ను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా ప్రజలను పరీక్షించి మందులు ఇచ్చేముందు ఎక్స్పైరీ డేట్ చూసుకోవాలని కోరినారు అలాగే బిపి షుగర్ ఇచ్చే మందులను సమయానికి అందజేయాలన్నారు అలాగే ఈ సీజన్లో వచ్చే జ్వరాలకు నొప్పులకు సంబంధించిన మాత్రలను ఇవ్వలన్నారు కాలనీ నందు మురికి కాలువలను పరిశీలించి తిమోపోస్ చెల్లించి బ్లీచింగ్ వేయించి మున్సిపల్ సహకారం తీసుకొని శుభ్రపరచాలని కోరినారు అలాగే జ్వరం అనగానే రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపాలని కోరినారు ఈ కాలంలో వచ్చే వ్యాధుల నుండి ప్రజలకు దోమతెరలు వాడాలని అలాగే ఎప్పుడు వండిన వేడి పదార్థాలు అప్పుడే భుజించాలని వారికి తెలియజేయడం జరిగినది సిబ్బంది అందరూ కూడా సబ్ సెంటర్ నందు ఉండి సేవలందించాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమారాణి మరియు ఆశలు ఉపేంద్ర నాగలక్ష్మి పార్వతి మాజీ కౌన్సిలర్ చెన్నై కూడా శోభ తదితరులు ప్రజలు పాల్గొన్నారు



# జిల్లాలో రైతు భరోసా విజయోత్సవ పండుగ

**ముఖ్యమంత్రి తో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ రైతుల ముఖాముఖీ - పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**




**తొవ్వ ప్రతినిధి ,జూన్ 23** జిల్లాలో రైతు భరోసా విజయోత్సవ పండుగను ఘనంగా నిర్వహించారు ముఖ్యమంత్రి తో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ రైతుల ముఖాముఖీ కార్యక్రమంలో హైదరాబాద్ సచివాలయం నుంచి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రసంగించారు స్థానిక రైతు వేదిక ద్వారా ఏటిగడ్డతండ, రైతువేదిక నుండి రైతులతో,అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ చరిత్ర భూమి చుట్టూనే మన పోరాటాలు, త్యాగాలు. ఉన్న ఊరిని, సొంత భూమిని తల్లిదండ్రులతో సమానంగా చూసుకుంటామని, ప్రజా ప్రభుత్వంలో మా మొదటి ప్రాధాన్యత రైతులు ఆ తరువాత మా ఆడబిడ్డలు, ఉద్యమకారులు, విద్యార్థులు అని అన్నారు. ఆనాడు కేసీఆర్ రైతు బందు ఎగ్గొడితే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.7625 కోట్ల నిధులను విడుదల చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఆత్మగౌరవాన్ని నిలబెట్టామన్నారు. 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు రూ. 20 వేల 617 కోట్లు వారి ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు.ఆగస్టు 15, 2024 న రైతులను రుణ విముక్తులను చేశాం ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ చెప్పిండని, వడ్లు కొనం అని మాట్లాడిండని,కానీ ప్రజా ప్రభుత్వంలో వరి పండించండి.. చివరి గింజ వరకు కొనడమే కాదు, మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని మాట ఇచ్చామన్నారు.మా మాటపై నమ్మకంతో రైతులు దేశంలోనే అత్యధికంగా వరిపండించే రాష్ట్రంగా నిలబెట్టారు 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపారు. దళారుల దోపిడీని నిలువరించి రైతును ఆదుకున్న చరిత్ర ప్రజా ప్రభుత్వానిది సాంబ వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యాన్సర్ బారిన పడేసి మాకు అప్పగించారన్నారు. 18 నెలల్లో 1 లక్షా 4 వేల కోట్లు కేవలం రైతుల కోసం ఖర్చు చేసిన రైతు ప్రభుత్వం మాది రైతును రాజుగా చేసి వ్యవసాయాన్ని పండుగ చేసిన ప్రజా పాలన మాది కాళేశ్వరం పేరుతో మీరు లక్ష కోట్లు కొల్లగొడితే.. 18 నెలల్లో రైతుల కోసం 1 లక్షా 4 వేల కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్న చరిత్ర మాది..వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తున్నాం.పాల్గొన్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా జిల్లాలో 205789 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 2434570876 వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస రావు, మురళీ, హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, తదితరులు ఉన్నారు.

# అన్నదాతల కుటుంబాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 24** రాష్ట్రంలోని రైతన్నల కుటుంబాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం పైఏర్పాటుచేసిన సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన నుంచి రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. రైతు భరోసా పథకం ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం అందించి ఆదుకుందున్నారు. ప్రభుత్వంపై కల్లబొల్లి మాటలు చెప్పే బారాస ప్రభుత్వం ఎన్నడు రైతుల పక్షాన ఆలోచించలేదని ఎద్దేవ చేశారు. రైతుల కుటుంబాల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు ముఖ్యమంత్రి సందేశాన్ని తూచా తప్పకుండా పాటించి పండించే పంటల్లో అధిక లాభాలు పొందాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని రైతాంగాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం రైతు వేదిక భవనంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులు ఆలకించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ కే యాస్మిన్ ఏ ఈ ఓ లు వల్లం ల ప్రవీణ్, రాంపల్లి చందన గౌడ్, ప్రతిభ, రవి తో పాటు ఆయా శాఖలో సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు



# హామీలు అమలు చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదు

**సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**యాదాద్రి జిల్లా:వలిగొండ: తొవ్వ ప్రతినిధి: జూన్ 24.** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఝార?ండ్ రాష్ట్రంలో ఉద్యమకారులను గౌరవించినట్లుగానే మన రాష్ట్రంలో హామీలను అమలు చేసి నెలకు 25వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని అలాగే మిగతా రాయితీలు కల్పించి ఉద్యమకారులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు

**- అగ్రికల్చర్ ఆఫీసర్ వర్షిత**



**తొవ్వ, జూన్ 24.**సంస్థాన్ నారాయణపూర్ : సంస్థ నారాయణపురం మండలంలోని రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు అదేవిధంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులతో మాట్లాడారు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా కింద నిధులు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు బీ.నవీన్, జే. సైదులు ప్రజాప్రతినిధులు రైతులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

# కంటి ఆరోగ్యం పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**




**తొవ్వ ప్రతినిధి ,జూన్.24:** కంటి ఆరోగ్యం పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని .. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అధికారులకు సూచించారు . మంగళవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఆప్తాలమిక్ ఆఫీసర్స్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఆప్తాలమిక్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూల్ పిల్లలకు, కంటికి సంబంధించిన వ్యాధులు గుర్తించడం, సమస్యలు ఉన్నవారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి, మరియు రీజినల్ కంటి ఆసుపత్రి వరంగల్ కి చికిత్స నిమిత్తం పంపించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు కంటి ఆరోగ్యం పై విస్తృత అవగాహన కల్పించి, స్క్రీనింగ్ శిబిరాలు, అలాగే అవసరమైన చికిత్సలు,రిఫరల్ చేయడం జరుగుతుందని, ప్రత్యేకంగా గ్రామీణ, పాఠశాలలకు వెళ్లే పిల్లలు, కంటి సమస్యల నిర్ధారణ, మైయోపియా, హైపర్‌మెట్రోపియా, కటారాక్ట్ వంటి వ్యాధుల గుర్తింపు కోసం స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రన్నారు. అవసరమైతే సర్జరీలకు ఉచిత రిఫరల్ చేయబడుతుంది అని అన్నారు.అలాగే, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ూఎజ%) పరిధిలో కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, విద్యార్థుల కంటి పరీక్షలు, మరియు వార్షిక రీచెకప్‌లు నిర్వహించడం జరుగుతుందని, కంటి సమస్యలు ఉంటే ఆలస్యం లేకుండా పార్సిల్ చేయించుకోవాలని, డాక్టర్ సలహా లేకుండా కంటి డ్రాప్స్ వాడకూడదని, చిన్నారులకు పాఠశాల వయసులోనే కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లా ప్రజలు తమ కంటి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి, ఏవైనా సమస్యలు ఉన్న సందర్భంలో సమీప ఆప్తాలమిక్ ఆఫీసర్‌ను సంప్రదించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆప్తాలమిక్ ఆఫీసర్స్, సుబ్బలక్ష్మి,జ్యోత్స్న రాజ్ కుమార్, కృష్ణ, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె.వి. రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, పాల్గొన్నారు.

# నారాయణ, శ్రీ చైతన్య, అంబిటాస్ స్కూలపై పిర్యాదు

**నలపరాజు రమేష్ BRSV మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు**



**తొవ్వ జూన్ 24 చౌటుప్పల్:** చౌటుప్పల్ మునిసిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండానే ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు బహుళ అంతస్తుల భవనాలలో ఎర్పాటు చేశారు. శ్రీ చైతన్య, అంబిటాస్ పాఠశాలలు గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాలలు నడుపుతు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అదే విధంగా పాఠశాలలకు ఇప్పటి వరకు కనీసం ఓపెనింగ్ పరిమిషన్లు సైతం తీసుకోలేదు..ఇదే విషయంపై ఇప్పటి వరకు పలుమార్లు అధికారులకు పిర్యాదులు సైతం చెయ్యడం జరిగింది అయినప్పటికీ అధికారులుగాని ఆయ పాఠశాలల యాజమాన్యాలుగాని కనీసం స్పందించటం లేదు ఈ పాఠశాలలకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నాకే నడిపించాల్సి ఉన్నప్పటికీ ఆయ యాజమాన్యాలు కాసుల కోసం కకుర్తితో నిబంధనలను పాటించకుండానే పాఠశాలలను నడుపుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. కావున ఇట్టి విషయాన్ని పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి పైన పేర్కొనబడిన పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆయ పాఠశాలలను సీజ్ చెయ్యాలని కోరడం జరిగింది.కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, నాయకులు నోముల సుకుమార్ రెడ్డి తదితరలున్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొవ్వ ,మహబూబ్బాద్ ,జూన్ 23:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించార ు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి వేగంగా భాగ్యం అందించాలని సూచించారు. హాస్పిటల్ లోని మెడికల్, ఫీవర్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ కేర్, పిరియాడిటిక్ , జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, దయాలసిస్, తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్ ద్రవిడ్, ఆలన సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లు, ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్, హెూమ్ కేర్ లు తదితరులతో మాట్లాడారు వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు .హాస్పటల్లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం సానిటేషన్ నిర్వహించాలని సూచిం చారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్, మెడికల్ కాలేజ్ స్థితిగతులను తెలుసుకున్నారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అందుకు ప్రతినిత్యం కాంట్రాక్టర్లు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పేషెంట్లకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు.కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 24**

మొదటినుండి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలేనని, రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని కాంగ్రెస్ పార్టీ తన చిత్త శుద్ధి చాటుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఉన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతు ఖాతాలో జమ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అనిపించుకున్నారని ఆయన అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, సన్న ధాన్యానికి 500 బోనస్, ఎకరానికి ఆరువేల రూపాయల చొప్పున రైతు భరోసా, రైతు బీమా కార్యక్రమాలను అమలు చేశారని ఆయన తెలిపారు. ఒక లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలలో చేయలేని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్త నరసింహారెడ్డి, జేల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్,



మాదురి జ్యోతి, బొడ్డు సురేందర్ రావు, కోట సుధాకర్, ఎండి నాసర్, గోదాసు శ్రీమన్నారాయణ, గొలుసుల ప్రసాద్, బొడ్డుపల్లి లింగయ్య, చల్ల ప్రకాష్, బత్తుల నవీన్, గంపల రామచంద్రారెడ్డి, మీర్జా బషీర్ బేగ్, ఉప్పు ప్రకాష్, మన్సూర్ అలీ, నోముల ప్రవీణ్, రైతులు తదితరులున్నారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు

**కేసముద్రం మండలానికి 15 కోట్ల 93 లక్షల రైతు భరోసా**

**కేసముద్రం వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకన్న అన్నారు**



**తొవ్వ, కేసముద్రం, జూన్ 24** :మంగళవారం రైతు వేదిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేసముద్రం ,ఉప్పరపల్లి,పెనుగొండ రైతు వేదికలలో రైతు నేస్తం ప్రోగ్రాం లో భాగంగా, వానాకాలం సీజన్ 2025 కు గాను తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా, సకాలంలో తక్కువ సమయంలో రైతు భరోసా నిధులు రైతుల యొక్క ఖాతాలో జమ చేసిన సందర్భంగా కేసముద్రం మండలంలోని, పైన తెలిపిన మూడు రైతు వేదికలలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రైతు భరోసా సంబరాలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రైతులతో ముఖాముఖి కార్యక్ర మంలో పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాట్లాడుతూ రైతులకు సకాలంలో రైతు భరోసా నిధులు జమ అయిన సందర్భంగా రైతులు రైతు భరోసా తమకు కావలసిన ఎరువులు విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దని అదేవిధంగా రుణమాఫీ ఇతర పథకాల ఉద్దేశించి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి వెంకన్న, మాట్లాడుతూ కేసముద్రం మండలంలో 15 రెవెన్యూ గ్రామాలకు ఐదు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల పరిధిలో ఉన్న మొత్తం రైతులు 15,991 గాను 15. కోట్ల 93 లక్షల గాను మంగళవారం వరకు 14,947 రైతుల ఖాతాలో 15 కోట్ల 35 లక్షల రైతు భరోసా నిధులు రైతుల యొక్క ఖాతాలో జమైనట్టు వారు తెలిపారు.కేసముద్రం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి బి .వెంకన్న,ఉప్పరపల్లి రైతు వేదికలో తాహసిల్దార్, వివేక్, అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం కేస ముద్రం, ధనసరి ఉపాధ్యక్షులు, అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వరరావు , మహబూ బాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్, రావుల మురళి, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, చిదిరాల వసంతరావు,సొసైటీ డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డి .రాజేందర్, ఎం శ్రీనివాస్, ఎన్ సాయి చరణ్, కే రవి వర్మ, వి లావణ్య,పంచాయతీ సెక్రటరీలు మరియు అభ్యుదయ రైతులు, మాజీసర్పంచులు, ఎంపీటీసీలు,మండలనాయకులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని సీఅండ్ ఎండికి పోస్ట్ గార్డ్ ద్వారా నమాచారం



**మందమర్రి టౌన్ జూన్ 24**

మందమర్రి మనుగడ కోసం శ్రావణ పెల్లి ప్రాంతంలో రెండు భూగర్భగనులను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర బొగ్గు గనుల డైరెక్టర్.సీ అండ్ ఎండి బలరాం నాయక్ కి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ద్వారా సమాచారం పంపించడం జరిగిందని మంగళవారం మందమరి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 8 బొగ్గు గనులు నడిచే సమయంలో 6000 మంది సింగరేణి కార్మికులు ఈ ప్రాంతంలో పనిచేసేవారని ఆ సమయంలో చేతివృత్తులు దుకాణదారులు ప్రైవేట్ స్కూల్స్ కులవృత్తులు చేసుకుంటూ కుటుంబాలను సాదుకునేవారని అన్నారు. వీరందరూ సింగరేణి ఉద్యోగులపై ఆధారపడి కార్మికుల పిల్లలతో పాటు వారి పిల్లలను కూడా చదివిపించుకుంటూ గౌరవంగా జీవించేవారు కానీ ఇక్కడ సింగరేణి సంస్థ భూగర్భ గనులపై దృష్టి పెట్టకపోవడంతో. కేవలం కేకే 5 కాసిపేట 1. కాసిపేట 2 బొగ్గు గనులు మనగడ ఉండడంతో ఇక్కడ. వివిధ చేతి వృత్తుల వారు వ్యాపారస్తులు ప్రైవేట్ స్కూల్స్ భవన కార్మికులు చాకలి మంగలి దర్జీ.వివిధ కులవృత్తుల వారు ఇక్కడ పనులు దొరకకపోవడంతో హైదరాబాద్.కు వలస వెళ్లే పరిస్థితి ఉత్పన్నమైనది తెలిపారు.తెలంగాణ రాష్ట్ర బొగ్గు గనుల సి అండ్ ఎం డి కి పోస్ట్ కార్డు ద్వారా సమాచారం పంపించడం జరిగిందని చెప్పారు.వీరు స్పందించే వరకు సింగరేణి కార్యాలయానికి మందమరి పరిసర ప్రాంత ప్రజలు రాజకీయ నాయకులు కార్మిక సంఘాలు.కుల సంఘాలు వ్యాపారస్తులు. మేధావులు పాత్రికేయులు. విద్యార్థులు మహిళలు ఈ పోరాటంలో తమ వంతు పాత్ర పోషించి ఒక పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమం చేసి మన ప్రాంతంలో రెండు బొగ్గు గనులను ఏర్పాటు చేపించుకునే విధంగా.సింగరేణి పై ఒత్తిడి తేవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు ఆర్ జయ, సుకన్య ,పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు ,మహిళా ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య,సామ నాగేష్ రెడ్డి,సత్యనారాయణ, రంగనాథ్,చాట్లపల్లి రాజేష్, జ్యోతి సామ కవిత ముల్కల భాగ్యలక్ష్మి భారతి అరుణ సన రమాదేవి,మమత ,దేవి,నరసమ్మ ,సమ్మక్క,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఈనాడు రిపోర్టర్ జీడిపల్లి దత్తు రెడ్డి అకాలమరణం

**ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీ.పి.సి.సి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సంతాపం..**



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 23:** ప్రముఖ తెలుగు దినపత్రిక ఈనాడు లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న సీనియర్ రిపోర్టర్ జీడిపల్లి దత్తు రెడ్డి సోమవారం రాత్రి 11:00 గంటల సమయంలో గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందారు. ఆయన మృతితో విలేకరుల వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది..ఈ ఘటనపై పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్వినిరెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. భగవంతుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుకుంటున్నాం అని వారు పేర్కొన్నారు..

# పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 24:**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం పరామర్శించారు ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆయన త్వరగా కోలుకోవాలన్నారు

# తెలంగాణ సర్వీస్ లోకి ఐఏఎస్ ఆమ్రపాలి

**తొవ్వ ,డెస్క్ ,జూన్ 24:**



ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కి క్యాట్ శుభవార్త చెప్పింది. ఏపీ నుంచి తిరిగి మళ్లీ తెలంగాణకు కేటాయించింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది..ఏడాది క్రితం ఏపీ, తెలంగాణ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించింది. తమను తెలంగాణకే కేటాయించాలన్న పలువురి అభ్యంతరాలనూ తోసిపుచ్చింది. కేంద్రం ఆదేశాలతో తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాట, రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ప్రశాంతి ఏపీలో విధులు నిర్వర్తించారు. తాజాగా మళ్లీ ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో ఆమ్రపాలి కాట గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ పనిచేశారు.

# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

**హుజురాబాద్ /జూన్ 24:**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగోని రాములు (55) ఇటీవల తాడిచెట్టు పైనుంచి కిందపడి తీవ్ర గాయాలకు గురికాగా దావకానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గత మే 24న రాములు గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైకెకి కల్లు గీస్తుండగా మోకుజారి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలైన రాములను 108 ద్వారా హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంలో వరంగల్ ఎంజిఎంకు తరలించారు. అక్కడినుండి మళ్లీ మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. రెక్క ఆడితే డొక్కా ఆడని గీత కార్మికుడు అయినా రాములు గౌడ్ మృతితో అతని కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని, భార్య, కూతుళ్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గీత కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి వంద రోజుల ప్రణాళిక

**మున్సిపల్ కమిషనర్ నాగరాజు తో సమీక్షా సమావేశం**

**అశ్వరావుపేట ఆర్సి జూన్ 24 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట పట్టణాన్ని సమగ్రం గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా శాసనసభ్యులు జారె ఆదినారాయ ణ ఇటీవలపదిహేను కోట్ల నిధులు మంజూరు చేయించారు ఈ నిధుల ను వినియోగించి వంద రోజుల్లో అ భివృద్ధి పనులు పూర్తి చేయాలనే ల క్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళి క రూపొందించారు ఈ ప్రణాళిక అ మలుపై సమీక్షించేందుకు ఈ రోజు మున్సిపల్ కార్యాలయంలో కమిష నర్ నాగరాజుతో ప్రత్యేక సమావే శం నిర్వహించారు ఈ సమావేశం లో అధికారుల నుంచి వివిధ విభా గాల ప్రగతి నివేదికలు తీసుకున్నా రు వంద రోజుల్లో పనులన్నీ పూర్త య్యేలాశాఖలమధ్యసమన్వ యం తో ముందుకు సాగాలనే దిశగా నిర్ణ యం తీసుకున్నారు అధికారులు ప్ర జల నుంచి వచ్చే ఫిర్యాదులను దృ ష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్ర మం లో చర్యలు తీసుకోవాలని సూచిం చారుఈకార్యక్రమంలో అధికారపా ర్టీ నాయకులు పట్టణప్రజలు వర్తకు లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకే ఫోన్ ట్యాపింగ్

**బీఆర్ఎస్‌పై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్**

హైదరాబాద్ జూన్ 24

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్ రెడ్డి వాంగ్మూలాలను ఇవాళ(మంగళవారం) సిట్ అధికారులు నమోదు చేశారు. 2023 నవంబర్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4వేల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు కనుక్కున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈటల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. తన కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, గన్‌మెన్‌లు ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికతో పాటు అంతకుముందు, తర్వాత కూడా ఫోన్ ట్యాపింగ్‌కి గురైనట్లు సిట్ గుర్తించింది. అలాగే.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సిట్ అధికారులకి ఫిర్యాదు చేశారు. 2020 నుంచి 2024 వరకు తన ఫోన్ సంభాషణలను రహస్యంగా తెలుసుకున్నారని ఫిర్యాదులో మాధవరం కృష్ణారావు తెలిపారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేసినట్లు సిట్‌కి తెలంగాణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెజండ్ల కిషోర్ బాబు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలను సిట్ అధికారులకి కిషోర్ బాబు ఇచ్చారు.

## సీనియర్ జర్నలిస్టు దత్తురెడ్డి మృతి పట్ల మంత్రి శ్రీధర్ బాబు సంతాపం

జగిత్యాల : ఈనాడు వరంగల్ సీనియర్ జర్నలిస్టు దత్తు రెడ్డి హఠాన్మరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సమాజం కోసం నిరంతరం తపించే ఒక మంచి జర్నలిస్ట్ ను కోల్పోవడం బాధాకరం అని అనతికాలంలోనే ఒక మంచి జర్నలిస్ట్ గా దత్తు రెడ్డి పేరు తెచ్చుకున్నారన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సరస్వతి పుష్కరాలు విజయవంతం కావడంలో ఆయన సహకారం మరువలేనిది,ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్ననని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు..

## ఆర్టీసీ పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కొరారు.ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ,టిజీ ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులు స్కూల్, కాలేజ్ కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని, పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు.నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోకి బస్సులు కావాలని, మరిన్ని రిక్వెస్ట్ స్టాప్ లు కావాలని అధికారులను కోరారు.పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఆర్.ఏం రాజు,డివిఏం భూపతి రెడ్డి, కోరుట్ల డీఎం, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఛలో ఇందూరును విజయం చేయాలి

**కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్**

**కోరుట్ల :** ఇందూరు జిల్లా కి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈ నెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని నియోజకవర్గ రైతులు, ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పిలుపు నిచ్చారు..40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంశాఖ మంత్రి వర్యులు అమిత్ షా,ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి లకు కోరుట్ల నియోజకవర్గం రైతుల,ప్రజల పక్షాన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్
ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ..

## ప్రతి వ్యక్తికి ప్రమాద బీమా అవసరం

**141 యువకులకు ఇన్సూరెన్స్ కల్పించిన పందెం సుఖేందర్ రెడ్డి**

**వనపర్తి :** వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రం పందెం అలివేలమ్మ సుఖేందర్ రెడ్డి స్వగృహం నందు మంగళవారము ఏర్పాటు చేసిన పోస్ట్ ఆఫీస్ వనపర్తి డివిజన్ ఎస్ పి ఓ ఎస్ భూమన్న, ఐపి గోపీనాథ్ ఆదేశానుసారం ఐపిపి బ్యాంక్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ పర్యవేక్షణలో 141 యువకులకు ప్రమాద బీమా కొత్తగా చేర్పించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో రాములు హాజరై మాట్లాడుతూ పందెం సుఖేందర్ రెడ్డి ప్రస్తుతం ఏదుల మండల కేంద్రంలో పాటు పలు గ్రామాలలో చేస్తున్నటువంటి ఆర్థిక సహాయాలు, విద్యలో ఎదగాలనే ఉద్దేశంతో విద్యార్థులకు బహుమతుల ప్రధానం ఎన్నో చేశారని, డబ్బులు అందరికీ ఉంటాయి. కానీ.. సహాయపడే గుణం కొందరికి మాత్రమే ఉంటుందని,నూటిలో ఒకరే ఉంటారన్నారు. యువకులకు ఇన్సూరెన్స్ కల్పించడం చరిత్రలో ఇదే మొదటిసారిగా మేము చూస్తున్నామని వారు పందెం సుఖేందర్ రెడ్డిని కొనియాడారు. ఇట్టి ఇన్సూరెన్స్ సంవత్సరానికి రూ. 565 చెల్లిస్తే 10 లక్షల బీమా ఉంటుందని, అందుకే ధీమాగా చెల్లించుకోవచ్చని ఐపిపి బ్యాంక్ సీనియర్ బిఎం రాజశేఖర్ అన్నారు. ఇన్సూరెన్స్ దాత .. పందెం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రం దాసరిగాలయ్య కుమారుడు మల్లయ్య యాక్సిడెంట్లో మృతి చెందారు.వీరికి ఇన్సూరెన్స్ లేనందున తన కుటుంబానికి ఆదుకునే పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ఇట్టి సమాచారం తెలుసుకున్న నేను మనస్థాపానికి గురై ఏ యువకునికి కూడా ఇలాంటి పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో పోస్ట్ ఆఫీస్ వారితో చర్చించి నా సొంత ఖర్చుతో ప్రమాద ఇన్సూరెన్స్ ను పోస్ట్ ఆఫీస్ వారి నుండి యువకులకు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించానని, ఒక్కరోజు మాత్రమే 141 యువకులకు ఇన్సూరెన్స్ చేయించామని, తర్వాత కూడా యువకులకు మళ్లీ అవకాశం కల్పిస్తామన్నారు.

## పిల్లలతో సహా తల్లి ఆత్మహత్యాయత్నం

**- తల్లీ, కొడుకు మృతి - కూతురును కాపాడిన గ్రామస్తులు**

**పెందుర్తి :** విశాఖ పెందుర్తిలో విషా దం చోటు చేసుకుంది. సత్తివానిపా లెంలో కుటుంబ కలహాలతో కొడు కు, కూతురుతో కలిసి ఓ తల్లి బావిలో దూకింది. ఈ ఘటనలో తల్లి, కుమారుడు మృతి చెందారు. కూతురు ప్రాణాలతో బయటప డింది. స్థానికులు కాపాడి ఆసుప త్రికి తరలించారు. సత్యవాణిపాలెం గ్రామానికి చెందిన కొల్లు పవన్, గీత భార్యాభర్తలు. వీరికి కుమారుడు భవిష్యన్ మణికంఠ, కుమార్తె మోక్షశ్రీ లు ఉన్నారు. పవన్ మద్యానికి బానిస అవవడంతో.. గీతతో తరచుగా గొడవలు అయ్యేవి. ఈ క్రమంలో గీత తన ఇద్దరు పిల్లలను బావిలో తోసేసి అనంతరం ఆమె కూడా దూకింది. ఈ ఘటనలో గీత, మణికంఠ మృతి చెందారు. మోక్షశ్రీ బావిలో మెట్టును పట్టుకొని ఉండటంతో ప్రాణాలతో బయటపడింది. గ్రామస్తులు మోక్షశ్రీ కాపాడారు. విషయం తెలుసుకున్న పెందుర్తి సీఐ సతీశ్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను విశాఖ కేజీహెచ్కు తరలించారు.

## గుండెపోటుతో మహిళా రైతు మృతి

**సి.బెళగల్ :** సి.బెళగల్ మండలం పలుకుదొడ్డి గ్రామంలో ఆదివారం రాత్రి గుండెపోటుతో బోయ తిమ్మలమ్మ (42) అనే మహిళ రైతు మరణించింది. మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు బోయ తిములమ్మ ఆదివారం పగలంతా తమ పొలంలోనే ఉల్లినాటివేసి సాయంత్రం కాల సమయంలో ఇంటికి వచ్చింది. రాత్రి భోజనం అనంతరం తనకు గుండెల్లో నొప్పి మంటగా ఉందని కుటుంబ సభ్యులకు తెలపగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సి.బెలగల్ ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యంలో మొండి బసప్ప గుడి ఆవరణంలో మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తిమ్మలమ్మకు భర్త చిన్న బజారి ఒక కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఏపీలో వార్డు, సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**అమరావతి :** ఏపీలో వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. బదిలీపై సొంత మండలానికి వెళ్లకూడదనే నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చింది. ఉద్యోగులు సొంత వార్డులో కాకుండా ఆ పట్టణంలోనే ఇతర వార్డులు, ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు బదిలీపై వెళ్లేందుకు అర్హులని తెలిపింది. అటు తమకూ ఇదే తరహా అవకాశం ఇవ్వాలని, ఒకే శాఖలోని ఉద్యోగులకు రెండు రకాల నిబంధనలు సరికాదని గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కరీంనగర్ ఎంపీగా తెలంగాణ కోసం సోనియాను ఒప్పించాను

- 10 ఏళ్లు ఆర్థిక విధ్వంసం.ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే
- ఎల్లారెడ్డి ప్రగతికి మదన్మోహన్ అంకితభావంతో కృషి : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- 4.30 కోట్లతో ఎల్లారెడ్డి బస్ స్టేషన్ ప్రారంభం



కామారెడ్డి, జూన్ 24

భారతదేశంలోని 29 రాష్ట్రాలలో ఒక తెలంగాణలోనే సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గత పది సంవత్సరాలు కేసీఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని మంత్రి విమర్శించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్మోహన్ అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. నిద్రలో కూడా ఎల్లారెడ్డి అభివృద్ధి గురించి మదన్మోహన్ మాట్లాడుతున్నారన్నారు. కరీంనగర్ ఎంపీగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీని ఒప్పించానని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. 4 కోట్ల 50 లక్షల రూపాయల స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన టిజీఎస్ఆర్టిసి బస్ స్టాండ్ ను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు, జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఎల్లారెడ్డి బస్ డిపో ఏర్పాటు గూర్చి కృషి చేస్తానన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సహాయం చేయడానికి మదన్మోహన్ శాసన సభ్యులు అయ్యారనీ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రాకముందు ఆర్టీసీ మూతపడే పరిస్థితి ఉండేది.. ఒక్క కొత్త బస్సు కొనలేదు..ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు.ఇప్పటి వరకు 190 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 6300 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో నై చెలెగ బస్సు క పయ్య అని ఉద్యమాన్ని చేశారని వారు సమ్మె చేసి మరణిస్తున్న కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని రెండు కొత్త బస్సు డిపో లు పెద్దపల్లి జిల్లా కేంద్రం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం కు అందించామన్నారు. చరిత్ర లో ఏనాడు లేని 9 రోజుల్లో 9 వేల కోట్ల పంట పెట్టుబడి సహాయం రైతులకు అందించామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్లు బోనస్ ,రైతు రుణమాఫీ , ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఒక సంవత్సరంలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచడానికి రాజీవ్ యువ వికాసం తీసుకొచ్చామని కరీంనగర్ ఎంపీగా ఢిల్లీ వేదికగా సోనియా గాంధీ ని ఒప్పించడానికి శక్తి మేర పని చేశాననీ పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.జుక్కల్ ఎల్లారెడ్డి కి అనుసంధానంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.నేను 1999 లో ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షుడిగా మార్క్ ఫేడ్ చైర్మన్ గా ఎంపీ గా ఇప్పుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయ్యాననీ పొన్నం ప్రభాకర్ వివరించారు. వెనుకబడ్డ ప్రాంతం అయినా ఎల్లారెడ్డిలో బస్ స్టాండ్ లేక అవస్థలు పడ్డామని బస్సే మనకు పరమావధి అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. 9 నెలలనుండి నిధులను సేకరించి బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసామనిబస్సులు ఎక్కితే కానీ ఇక్కడి పజలకు జీవనాధారమ్ లేదన్నారు. బస్ డిపో ఏర్పాటు 40 ఏండ్ల ఆకాంక్ష అని డిపో జాగా ఉంది బస్ డిపో అందించి ప్రజల కోరిక తీర్చాలన్నారు. నా జీవితంలో సువర్ణ అక్షరాలతో రాసుకునే రోజనీ ఎమ్మెల్యే మదన్మోహన్ చెప్పారు.

# పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు..

## నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్ జూన్ 24

ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

**పని చేయకపోతే డిమోషన్..**

అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ఇవాళ(మంగళవారం) గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**పదేళ్లు అధికారం మనదే..**

గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లాగా పనిచేయాలని సూచించారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని అభివర్ణించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**నేతలు కలిసి పని చేయాలి..**

మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయని చెప్పారు. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని ఉద్ఘాటించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీల వంటి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసుకోవాలని ఆదేశించారు. పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. మన ప్రభుత్వ%శీ% చాలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని



ఉద్ఘాటించారు. అనేక సామాజిక అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో చాలా సవాళ్లు ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు మన ముందుకు రాబోతున్నాయని వెల్లడించారు. తాను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కేసీఆర్..దమ్ముంటే అసెంబ్లీకి రా

## తెలంగాణ ద్రోహులెవరో అక్కడే తేల్చుకుందాం

- కేసీఆర్ సచ్చిన పాము.. బీఆర్ఎస్ చచ్చిన పార్టీ - గోదావరి సెంటిమెంటుతో మంటపెట్టే ప్రయత్నం
- కేసీఆర్ శకుని.. మేనల్లుడు హరీశ్ శనీశ్వరుడు - సోనియాకు అండగా నిలవాలని బాబును వదులుకున్నా
- రైతు భరోసా విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24:** కేసీఆర్‌కు ధైర్యం, నిజాయితీ చిత్తశుద్ధి ఉంటే గోదావరి జలాలపై శాసనసభలో చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాలు విసిరారు. “దమ్ముంటే స్పీకర్‌కు లేఖ రాయి... చెప్పిన తేదీ నాడు అసెంబ్లీ పెడతాం. గోదావరి జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసింది ఎవరు? ప్రాణహిత– చేవెళ్లను మార్చి రూ.లక్ష కోట్లు దోచుకున్నదెవరు?” అక్కడే తేల్చుకుందామన్నారు. “గోదావరిలో 3 వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయని, వాటిని రాయలసీమకు తరలించాలని 2016 చెప్పింది మీరు కాదా? మొత్తం వివరాలతో అసెంబ్లీకి వస్తా. మీరు అసెంబ్లీకి వచ్చి చర్చించటానికి సిద్ధంగా ఉన్నారా?” అని నిలదీశారు. కేసీఆర్ చెప్పిన తర్వాతే ఉమాభారతి ఆదేశాల మేరకు గోదావరి నుంచి బనకచర్లకు నీళ్లు తరలించటానికి, హంద్రీనీవాకు 400 టీఎంసీలు తరలించటానికి 2016లో చంద్రబాబు జీవో ఇచ్చారని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2018లో వ్యాప్కోసను నియమించింది నిజం కాదా? గోదావరి జలాలను బనకచర్లకు తరలించటానికి వ్యాప్కోస్ నివేదిక ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. గోదావరి నీళ్లు 3 వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయని కేసీఆర్ ఇచ్చిన బోడి, ఉచిత, దిక్కుమాలిన సలహాతోనే ఈ రోజు ఈ దరిద్రం దాపురించిందని వ్యాఖ్యానించారు. రోజమ్మ పెట్టిన రాగి సంకటి, రొయ్యల పులుసు తిని రాయల సీమను రతనాల సీమగా చేస్తానని చెప్పిన చవటవు నీవు కాదా? అని కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిని చేసి ప్రజలు దీవిస్తే.. వందల టీఎంసీలు రాయలసీమకు తరలించమని చెప్పి రాష్ట్రాన్ని




ఎడారిగా మార్చి ద్రోహం చేశారని మండిపడ్డారు. వ్యవసాయ మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం సచివాలయ ప్రాంగణంలో జరిగిన రైతు భరోసా విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ చీఫ్ మహేషకుమార్ గౌడ్ హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,600 రైతు వేదికల్లో దీనిని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రానికి బచావత్ ట్రైబ్యునల్ 811 టీఎంసీలు కేటాయిస్తే.. 512 టీఎంసీలు ఆంధ్రాకు తీసుకోవాలని, 299 టీఎంసీలు తెలంగాణకు సరిపోతాయని చంద్రబాబుకు వంగివంగి దండం పెట్టి చెప్పి సంతకం పెట్టింది నీవు కాదా? అని కేసీఆర్‌ను నిలదీశారు. పదేళ్లలో ఏ ఒక్కరోజూ 299 టీఎంసీలు పూర్తిగా వాడలేదన్నారు. 68% పరివాహక ప్రాంతం తెలంగాణలో ఉన్నందున 555 టీఎంసీలు తెలంగాణకు రావాలని, 299 టీఎంసీలకు సంతకం పెట్టి మరణ శాసనం రాసింది కేసీఆరేనని వ్యాఖ్యానించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# స్థానిక ఎన్నికల బాధ్యత మీదే....

# పని చేస్తే ప్రమోషన్.. లేదంటే డిమోషన్

# మంత్రి పదవుల కోసం ధర్నాలు చేస్తారా...



## మంత్రులు కు ముఖ్యంమత్రి దిశా నిర్దేశం ....

**తొవ్వ ,ప్రతినిధి జూన్ 24:**
మంత్రుల తీరుపై సీఎం రేవంత్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సరైన రీతిలో దృష్టి పెట్టడం లేదని," స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యత అంతా వారిదేనని స్పష్టం చేశారు. నిధులు, బాధ్యతలు అన్నీ మీ దగ్గరే ఉన్నాయిన్నాయని, నామినేటెడ్ పోస్టులు ఎందుకు భర్తీ చేయడం లేదని, వెంటనే జిల్లాల్లో ఆ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. కార్యకర్త లను నారాజ్ చేయవద్దన్నారు. ఇవాళ గాంధీభ వన్లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. మంత్రి పదవుల కోసం



ధర్నాలు చేయించడం ఏంటి? పదవులు అడగడంలో తప్పు లేదు. కానీ ఇవాళ ఒకరు ధర్నా చేశారని రేపు ఇంకొకరు ధర్నా చేస్తారని, ఇది పార్టీలో క్రమశిక్షణారాహిత్యానికి దారితీస్తుందని మండి పడ్డారు. పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవ హరించాలని హెచ్చరించారు.గోల్డెన్ పీరియడ్..పార్టీ, ప్రభుత్వం జోడెదుల్లా పనిచేయా లని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామన్నారు. 18 నెలల ప్రభుత్వపా లన గోల్డెన్ పీరియడ్ అని చెప్పారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీజూబ్లీహిల్స్ బై పోల్ కు సిద్ధంకండి..పార్టీ కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని, లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సీఎం హితవు పలికారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీ లు వంటి నామినేట్ పోస్టులు భర్తీ చేసుకోవాలన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు భవిష్యనిర్మాణంపై పీసీసీ దృష్టి సారించాలని అన్నారు. మరోసారి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చేలా అంతా కలిసి ఐకమత్యంగా పనిచేయాలని కోరారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాలని ఆదేశించారు. పని చేస్తేనే పదవు లు వస్తాయని అన్నారు. అలాగే పదవులు పొందిన వారు పని చేయకుంటే వారికి డీమోషన్ ఇస్తామని వార్నింగ్ ఇచ్చారు.స్థానిక ఎన్నికలు ముందుకు రాబోతున్నాయన్నారు. తాను గ్రామస్థాయిలో పర్యటించడానికి సిద్ధంగా ఉన్నానని, ఇందుకు అందరూ రెడీగా ఉండాలని ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని సూచించారు. అభ్యర్థి ఎవరు అనేది అధిష్టానం పరిధిలోని అంశం అని ఆలోపు ఎవరు కూడా. తానే అభ్యర్థిని అని చెప్పుకోవద్దని స్పష్టం చేశారు.

# సర్వేయర్ హత్య కేసు విచారణ వేగం

### పోలీసుల అదుపులో భార్య ఐశ్వర్య, తల్లి సుజాత.

### బ్యాంకు మేనేజర్ తో కలిసి మాస్టర్ ప్లాన్...

### పరారీలో కీలక సూత్రధారి తిరుమలరావు

**తొవ్వ డెస్క్ ,జూన్ 23:**
సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జిల్లా పోలీసులు ఈ కేసును ప్రతిష్టగా తీసుకొని విచారణ చేపట్టారు ,ఇప్పటికే పలు బృందాలను ఏర్పాటు చేశారు. కర్నూల్ కేంద్రంగా హత్యకు ప్లాన్ చేసి సుపారీ గ్యాంగ్తో ఈనెల 17న గద్వాల పరిసర ప్రాంతాలలో తేజేశ్వర్ను కారులో తీసుకెళ్లి హత్య చేసినట్టు



విచా రణలో తేలినట్టు తెలుస్తోంది. బ్యాంక్ ఉద్యోగి దీనికి సూత్రధారి కాగా సర్వేయ ర్ భార్య ఐశ్వర్య, ఆమె తల్లి సుజాత సహకారం ఉన్నదని సమచారం. కొంతకాలంగా సదరు ఉద్యోగితో తల్లీకూతుళ్లు సన్నిహితంగా ఉంటున్నట్టు తెలుస్తోంది. పెండ్లి రద్దు చేసుకుని మళ్లీ ప్రేమించి..మొదట ఐశ్వర్య పెండ్లికి నిరాకరిం చగా ఎంగేజ్ మెంట్ తర్వాత వివాహాన్ని పెద్దల సమక్షంలో రాత పూర్వకంగా రద్దు చేసుకున్నారు. ఆ తర్వాత తేజేశ్వర్, ఐశ్వర్యలు ఇద్దరు ప్రేమించు కోవడంతో పెద్దలను ఒప్పించి వివాహంచేసుకున్నారు. అయితే పెండ్లికి ముందే ఐశ్వర్య బ్యాంకు ఉద్యోగి తిరుమలరా వుతో సంబంధం నడుపుతున్నట్లు సమాచారం. వివాహం తర్వాత కూడా రిలేషన్ ను కొనసాగించినట్టు తేజేశ్వర్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే అనేకసార్లు కలిసిన తిరుమ లరావు, భార్య ఐశ్వర్య, అత్త సుజాత కలిసి మర్డర్ ప్లాన్ వేసినట్టు స్పష్టమవు తోంది. గద్వాల పట్టణం పరిధి పూడూరు శివారులో హత్య చేసి మృత దేహాన్ని కారు డిక్కీలో వేసుకుని వెళ్లి కర్నూల్ జిల్లాలోని పాణ్యం వద్ద పడేసి నట్టు తెలుస్తోంది.సుపారీ గ్యాంగ్ అరెస్ట్..తేజేశ్వర్ మృతదేహం లభ్యం అనంతరం పోలీసులు విచారణను ముమ్మరం చేశారు. ఇప్పటికే ఐశ్వర్య, సుజాతలను అదుపులోకి తీసుకోగా, జమ్మిచ్చేడుకి చెందిన మరో వ్యక్తిని నిన్న అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. సుపారీ గ్యాంగ్ను సైతం అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. కీలక సూత్రధారి అయిన బ్యాంకు ఉద్యోగి తిరుమలరావు పరారీలో ఉన్నాడు.

### పంచాయతీ ఎన్నికలపై బుధవారం హైకోర్టు తీర్పు...

**తొవ్వ ,డెస్క్ . జూన్ 23:**
గ్రామపంచాయతీ ఎన్నికలపై బుధవారం హైకోర్టు తీర్పు వెలువరించనుంది. పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలంటూ దాఖలైన పిటీషన్లపై హైకోర్టులో సోమవారం వాదనలు ముగిశాయి. ఇరువైపులా వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. బుధవారం తీర్పు వెలువడనుండటంతో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది.ఏడాదిన్నరగా ఎన్నికలు నిర్వహించకుండా : 2024 జనవరి 31వ తేదీన సర్పంచుల పదవీ కాలం ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదంటూ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్? పదవీకాలం ముగిసిన అభ్యర్థులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ టి.మాధవిదేవి విచారణ నిర్వహించారు. ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా తేదీలు వెల్లడిస్తామని, ప్రభుత్వం చెప్పినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ల తరపు



న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.60రోజుల సమయం కావాలి ఏడాదిన్నర పంచాయతీలో సరైన పాలన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాదించారు. పంచాయతీలకు పాలకవర్గం లేకుండా ఉండొద్దని సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయన్నారు.

# వామపక్షాలతో కలిసి జాగృతి బిసి పోరు ..

# సంపూర్ణ మద్దత్తు ప్రకటించిన సీపీఎం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో ఎమ్మెల్సీ కవిత భేటీ...



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 13**
కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా బిసి రిజర్వేషన్ అమలు చేసేవరకు పోరాడాలని తెలంగాణ జాగృతి తీసుకున్న నిర్ణయంలో భాగంగా అటు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , మద్దతు కోరిన విష్యం విధితమే అందులో భాగంగా తెలంగాణ లో బిసి ఉద్యమానికి బలమైన వామపక్ష పార్టీ ల మద్దతు కూడ తోడు చేసుకోవాలని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిర్ణయించుకొని మంగళవారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భేటీ అయ్యారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై జూలై 17న చేపట్టనున్న రైల్ రోకో కార్యక్రమానికి మద్ధతివ్వాలని కోరిన ఎమ్మెల్సీ కవిత - ఎమ్మెల్సీ కవిత బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్ధతు ప్రకటించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ. కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం గత రెండేళ్లుగా ఉద్యమిస్తున్నాం- అందులో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీ ఆమోదించిందిరాష్ట్రపతి ఆమోదానికి బిల్లు మూడు నెలల క్రితమే వెళ్లినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం లేదుకాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందిఢిల్లీకి వెళ్లడంలో హాఫ్ సెంచరీ చేసినా సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ తో ఈ అంశంపై మాట్లాడకపోవడం శోచనీయంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలంటే ఉద్యమబాటనే మార్గం అని జూలై 17న రైల్ వ్యవస్థను స్థంభించే విధంగా రైల్ రోకో చేపట్టబోతున్నాం కలిసి వచ్చే భావసారుప్యతగల శక్తులన్నింటినీ మద్ధతు కోసం కలుస్తున్నాం అన్నారు ఉద్యమాలకు పేరెన్నికగల సీపీఎం పార్టీ నాయకులను కూడా కలిశామని బిల్లు ఆలస్యమైతే బీసీలు ఉద్యోగులు, విద్యార్థులు రిజర్వేషన్లలో వాటాను కోల్పోతార సిపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తున్న ఉద్యమానికి సీపీఎం సంపూర్ణ మద్ధతిస్తోందని మరోసారి స్పష్టం చేశారు ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయమైన డిమాండ్ సామాజిక న్యాయం కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషి అభినందనీయం రిజర్వేషన్లను పెంచి అసమానతలను తొలగించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది బీజేపీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా ఉంటుంది మొన్నటి వరకు కులగణనను కూడా బీజేపీ పార్టీ వ్యతిరేకించింది- ప్రజా ఉద్యమాలకు తలొగ్గి కులగణన చేయడానికి ముందుకొచ్చిందిరిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర బీజేపీ నాయకులు నోరువిప్పడం లేదు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కేంద్రంపై ఒత్తడి చేసే బాధ్యత బీజేపీ నాయకులపై కూడా ఉంది కేవలం కేంద్రానికి వినతి పత్రాలు అందించే వరకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం కావద్దు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి దే అన్నారు ఈ కార్యక్రమాలో సీపీఎం జాగృతి నేతలు పాల్గొన్నారు .




తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 13

మానవ సంబంధాలు మంటగలిసిపోతు న్నాయి. చదువుకోవాల్సిన వయసులో యువత పేద మార్గంలోపడుతున్నారు వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ పరిధిలోని జీడిమెట్లలో తల్లీకూతుళ్లు ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. అయితే, 10 తరగతి చదువుతోన్న కూతురు(16)కి నల్లగొండకు చెందిన పగిల్ల శివ (19) అనే యువకుడితో 8 నెలల క్రితం ఇన్స్టాగ్రామ్ లో పరిచయం ఏర్పడింది. క్రమంగా ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసింది. ఇదే విషయాన్ని కూతురు తన తల్లి అంజలికి చెప్పగా, చదువుకోవాల్సిన వయసులో ఈ ప్రేమలు ఏంటని ఇద్దరిని మందలించింది. దీంతో తమ ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లి అంజలిని ఎలాగైనా అంతమొందించాలని ప్లాన్ వేశారు.సోమవారం సాయంత్రం నల్లగొండ నుంచి వచ్చిన ప్రియుడు శివ నేరుగా బాలిక ఇంటికి వెళ్లి పూజ చేస్తున్న అంజలి పై వెనుకనుంచి దాడి చేశాడు. అనంతరం బెడ్షీట్ అంజలి ముఖాన్ని కప్పగా.. తల్లి అని కూడా చూడకుండా కుమార్తె తలపై సుత్తితో బలంగా బాదింది. అయినా ప్రాణం పోకపోవడంతో ఆమె మెడను శివ తమ్ముడు యశ్వంత్ కిరాతకంగా కత్తితో కోసేశాడు. స్థానికుల ఫిర్యాదుతో జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని ముగ్గురు నిందితు లను అదుపులోకి తీసుకున్నారు. అయితే, చనిపోయిన అంజలి ఎవరో కాదు.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మకు స్వయానా మునిమనవరాలు. ఆమె తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఫోక్ సింగర్ ఉన్నారు. ఆమె స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి. కూతురే తల్లిని ఇలా దారుణంగా చంపేయడంతో స్థానికులు ఒక్కసారిగా నివ్వెరపోయారు.

అక్కే చంపింది.. బాలిక చెల్లి

తాను ట్యూషన్ నుంచి వస్తుంటే అక్క తనను గల్లీలోనే ఆపిందని, 20 నిమిషాల తర్వాత వచ్చి చూస్తే ఇంట్లో అమ్మ కిచెన్ లో స్పృహ తప్పి పడిపోయి ఉందని బాలిక చెల్లి మీడియాకు చెప్పింది. చని పోలేదని తెలిసి అక్క మరో వ్యక్తికి ఫోన్ చేసిందని, ఆ తర్వాత ఇద్దరు వ్యక్తులు సుత్తితో తలపై కొట్టి అమ్మను చంపే శారని వెల్లడించింది. అక్కే అమ్మను చంపేసిందని స్పష్టం చేసింది.

.

## సాంస్కృతిక సారథి కళాకారిణి సట్ల అంజలి భౌతిక కాయానికి నివాళులర్పించిన డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్...



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కూతురు ఆమె ప్రియుడి చేతిలో హత్యకు గురి అయిన సట్ల అంజలి భౌతిక కాయాన్ని అంత్యక్రియల కోసం పుట్టినిల్లు ఇనుగుర్తికి తీసుకువచ్చారు. గత మాసం వరకు జిల్లాలో పని చేసిన అంజలి బదిలీ పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు వెళ్ళిందనీ గత మాసం వరకు ఇక్కడ పనిచేసిన అంజలి స్థానిక కళాకారులతో సామాజిక ఉద్యమాలు, సాంఘిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారథి జిల్లాఅధ్యక్షులు కంబాలపల్లి సత్యనారాయణ తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం పది వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా సాంస్కృతిక సారథి టీం లీడర్స్ కొమ్మిరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, సంస్కృతిక సారి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, బండ వెంకన్న, దర్శనం యుగేందర్, ప్రవీణ్, నరేష్, డప్పు శీను , పాషా, ఐలేష్ , తదితర సభ్యులు పాల్గొన్నారు.


## గంగుల కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల కృష్ణ యాదవ్

### బత్తుల బ్రదర్స్ సేవా ఫౌండేషన్ నుంచి కింటా బియ్యం వితరణ




తొవ్వ ,మహబూబాబాద్ ,జూన్ 24:

ఇటీవల రామచంద్రపురం కాలనీ1 4వ వార్డులో గంగుల శ్రీనివాస్అమ్మ గారైనగంగుల శాంభవి. మృతిచెందగా మంగళవారం బత్తుల బ్రదర్స్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తుల కృష్ణ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కింట బియ్యాన్ని సేవా ఫౌండేషన్ ద్వారా వితరణ చేశారు .. ఈ కార్యక్రమంలో దండే శ్రీహరి, గంగుల గిరి, గంగుల సంజీవ,జిలకర శ్రీహరి, కాలనీ వాసులు పాల్గొన్నారు...







# బోర్డులు ఎండి... వైద్యులు మాత్రం ఎంబీబీస్

## అర్హతలను మించి వైద్యం ....వికటిస్తే అధోగతి.....

## ఆర్ఎంపీలను ఏజంట్లుగా పెట్టుకొని దందా...

## జిల్లా కేంద్రంలో పుట్టుకొస్తున్న కొత్త డాక్టర్లు ..... ఆసుపత్రులు



తొవ్వ , మహబూబాబాద్ ,జూన్ 23:

రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జిల్లా అయిన మహబూబాబాద్ లో డాక్టర్ల నయా దందా షురువైంది ఓ పక్క సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దశలో జిల్లాలో గల్లీకి ఓ వైద్య శాల , రష్యా ఉక్రెయిన్ దేశాల యూనివర్సిటీ ల ఎంబి బి ఎస్ సర్టిఫికేట్ల తో ఏకంగా ఎండి బోర్డులు తగిలించుకొని అర్హతలకు మించి వైద్యం చేస్తున్నారు . "2010 క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్" గూర్చి ఏమాత్రం అవగహన లేని వైద్యులు గా చలామణి అవుతున్నారు . జిల్లా కేంద్రంలో ఓ పాత ఇల్లులు అద్దెకు తీసుకోవడం దానికి ఒక ఎండి ఒక ఎంబిబిఎస్ వారవారం ఓ హైద్రాబాద్ నుంచి స్పెషాలిసిస్ట్ ను పిలిపిస్తున్నామనే కలర్ బోర్డులను ఏర్పాటు చేసి కొత్త ట్రెండ్ తో వంచన చేస్తున్నారు . జిల్లాలో సుమారు 160 పై చిలుకు హాస్పిటల్ జిల్లా వైద్య శాఖ లో నమోదు అయ్ వున్నాయ్ కానీ తొవ్వ చేసిన సర్వే జిల్లా మొత్తంలో సుమారు 200 నుంచి ఇంకా ఎక్కువగానే ఉన్నట్టు సమాచారం ఇక ఫస్టు ఎయిడ్ సెంటర్లు ఎంబిబిఎస్ ఎండి పేర్లతో బోర్డులు పెట్టి ఆర్ ఎంపీ లు ప్రాక్టీస్ చేస్తున్నారు వీటిని అడిగేవారు లేరు ఎవరైనా వైద్య శాఖ నుంచి వస్తే వారిని మెప్పించి పంపించాలో మాకు తెలుసు అనే రీతిలో జిల్లా ప్రయివేట్ డాక్టర్లు వున్నారు . ఇక ఈ ఆసుపత్రలు



నడవడానికి ఆర్ ఎంపీ లను ఏజంట్లు గా పెట్టుకొని దందా నిర్వహిస్తూ, పేషెంట్ ట్రీట్ మెంట్ లో కమిషన్ బేస్ గా తెరలేపారు. మహబూబాబాబాద్ చుట్టూరా తండాలు ఏజెన్సీ గ్రామాలు ఉండటం పెద్దగా అక్షరాస్యత లేకపోవడం తో ముఖ్యంగా ఆర్ ఎంపి వైద్యులు గ్రామల్లో తండాల్లో ఇష్టను సారంగా వ్యవహరిస్తున్నాడటం తో వీరు చెప్పిందే గ్రామీణ ప్రజలు నమ్మతున్నారు . ఇటీవల జిల్లా కేంద్రంలో ఏకంగా ఎండి బోర్డు పెట్టుకొని ఎంబిబిఎస్ ట్రీట్ మెంట్ ఇస్తున్న విషయం జిల్లా వైద్య శాఖ అధికారులకు తెలిసి సదరు ఆసుపత్రి తనకీ వెళ్లినట్టు సమాచారం దీనిపై అధికారులు వాళ్ళ సర్టిఫికెట్స్ అడుగగా హైదరాబాద్ లో ఓ యూనివర్సిటీలో ఉన్నట్టు సదరు డాక్టర్లు తెలిపేరు అసలు విషయం ఏమిటంటే వారు కేవలం రష్యాలో ఎంబిబిఎస్ చేసినట్టు ఎండి చేయకుండానే వైద్యం చేస్తున్నారు తెలిసింది . ఇలా గల్లీకి ఓ వైద్యుడు ఎటువంటి అనుమతులు చట్టాల పరిజ్ఞానం లేకుండానే వైద్యం చేస్తున్నారని . జిల్లా వైద్య శాఖ అధికారులు వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు .

